13 నుంచి బడులకు సంక్రాంతి సెలవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈ నెల 13 నుంచి సంక్రాంతి సెలవులు ఉండనున్నాయి. ఇందుకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. పాఠశాలలకు 17 వరకు, జూనియర్ కాలేజీలకు 15వ తేదీ వరకు ఈ సెలవులుంటాయి. అంటే బడులకు ఐదు రోజులు, జూనియర్ కాలేజీలకు మూడు రోజులు మాత్రమే ప్రభుత్వం సెలవులను ప్రకటించింది.

ఇనార్బిట్ మాల్‌లో 50% డిస్కౌంట్

హైదరాబాద్ : నగరంలోని ఇనార్బిట్ మాల్‌లో 50 శాతం వరకు డిస్కౌంట్లు అందిస్తున్నట్లు తెలిపింది. దాదాపు వందకు పైగా బ్రాండ్లపై తగ్గింపును కల్పిస్తున్నట్లు పేర్కొంది. జనవరి 31 వరకూ ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయన్నారు వస్త్రాల నుంచి పాదరక్షల వరకు తమ స్టోర్‌లో లభ్యమవుతాయని తెలిపింది.

మాస్టర్‌ప్లాన్ మాకొద్దు..

- కుటుంబాలతో రైతన్న ఆందోళన-విపక్షాల మద్దతు
- కామారెడ్డి కలెక్టరేట్ వద్ద తీవ్ర తోపులాట
- రైతు ఆత్మహత్యతో కట్టలు తెచ్చుకున్న ఆగ్రహం
- అభ్యంతరాలు స్వీకరిస్తాం - కలెక్టర్ జితేష్ వి పాటిల్

పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకువస్తున్న రైతులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై రైతులు చేపట్టిన ఆందోళన తీవ్రరూపం దాల్చింది. కామారెడ్డి పట్టణం రణరంగంగా మారింది. ప్రశాంతంగా ఉండే నూతన కలెక్టరేట్ రైతన్న ధర్నాతో దద్దరిల్లింది. కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించడంతో రైతులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఓ దశలో బారికేడ్లను రైతులు తోసేశారు. దాంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ముగ్గురు రైతులకు గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీనివ్వాలంటూ రైతులు భీష్మించుకూర్చున్నారు. రాత్రి వరకూ ధర్నా సాగింది. రైతుల ఆందోళనకు విపక్ష నాయకులు మద్దతు తెలిపారు.

మాస్టర్‌ప్లాన్‌ను నిరసిస్తూ కామారెడ్డి రైతు ఐక్య కార్యాచరణ కమిటీ కొన్ని రోజులుగా నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. మాస్టర్‌ప్లాన్‌లో తమ భూములు కోల్పోతామనే ఆందోళనతో విలీనగ్రామమైన అడ్లూర్ ఎల్లారెడ్డిలో పయ్యావుల రాము అనే రైతు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనతో రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గురువారం ఉదయం నుంచి విలీన గ్రామాల నుంచి రైతులు, వారి కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. మొదట సిఎస్‌ఐ చర్చి నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. మాస్టర్‌ప్లాన్ మాకొద్దు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అయితే రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు రైతులను నిలువరించారు. రైతులను శాంతింపచేసేందుకు డిఎస్‌పితోపాటు అడిషనల్ ఎస్‌పి ప్రయత్నించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు శవాన్ని రైతులకు తెలీయకుండా జిల్లా ఆస్పత్రికి తరలించి రహస్యంగా పోస్టుమార్టం చేయించారని పోలీసులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అడిషనల్ ఎస్‌పి అనన్య వ్యాఖ్యలు రైతులను మరింత ఆగ్రహానికి గురి చేశాయి. దాంతో ఒక్కసారిగా బారికేడ్లను తోసుకుంటూ కలెక్టరేట్‌లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ దశలో రైతులకు, పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది. ఈ సమయంలో ముగ్గురు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. సంతోష్, స్వామితో పాటు స్రవంతి గాయపడ్డారు. వీరిని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. రైతులు ప్రభుత్వానికి, మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ధర్నా చేయడంతో ఆ ప్రాంతమంతా నినాదాలతో హోరెత్తింది. ఎనిమిది విలీన గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల మంది రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చి మాస్టర్‌ప్లాన్ రద్దు చేస్తామనే స్పష్టమైన హామీనిచ్చే వరకు ఆందోళన విరమించబోమని భీష్మించుకూర్చున్నారు. రాత్రి ఎనిమిది గంటలు అయినా ధర్నా కొనసాగుతూనే ఉంది.

విపక్షాల మద్దతు..

మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి ఇతర రాజకీయ పక్షాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రైతుల భూములు తీసుకొని బడా వ్యాపారవేత్తలకు కట్టబెడుతోందని విమర్శించారు. మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాగా వీరి ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన నిజామాబాద్ ఎంపి అరవింద్‌ను కలెక్టరేట్ వద్ద అరెస్ట్ చేశారు. ధర్నాలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందర్‌రావు పాల్గొని మద్దతు తెలిపారు.

అడ్లూర్ ఎల్లారెడ్డిలో రాజీనామాలు

మాస్టర్‌ప్లాన్ వివాదం తీవ్రమవడంతో అడ్లూర్‌ఎల్లారెడ్డిలోని ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు రాజీనామా చేశారు. సర్పంచ్ సైతం రాజీనామా చేయాలని సర్పంచ్ భర్తపై స్థానిక రైతులు దాడి చేశారు.

అభ్యంతరాలు చెప్పండి: కలెక్టర్

మాస్టర్‌ప్లాన్ కేవలం ముసాయిదా మాత్రమేనని, దీనిపై అభ్యంతరాలుంటే తెలపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. రైతులు ఆందోళన విరమించాలని కోరారు. మాస్టర్‌ప్లాన్‌కు ఇంకా ఆమోద ముద్ర పడలేదని వివరించారు. అభ్యంతరాలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

పెండింగ్ వేతనాలివ్వకపోతే నీరు బంద్

- సంగారెడ్డి మిషన్ భగీరథ ఎస్‌ఇ ఆఫీస్ ఎదుట సిఐటియు ధర్నా

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకపోతే మిషన్ భగీరథ పంప్ హౌస్‌ల్ని బంద్ చేసి ఇంటింటికీ నీటి సరఫరాను నిలిపేస్తామని సిఐటియు సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి సాయిలు హెచ్చరించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎస్‌ఈ ఆఫీస్ ఎదుట మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో 7 కాంట్రాక్టు సంస్థల పరిధిలో 8 వేల మంది మిషన్ భగీరథ కార్మికులు పని చేస్తున్నారన్నారు. వీరందరికీ ఒక్కో కాంట్రాక్టర్ ఒక్కో రకంగా వేతనాలిస్తూ దోపిడి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం ఒక్కో కార్మికుడికి రూ.14,400 వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ.7500 నుంచి రూ.9 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. ఎవరెస్ట్, కేఎన్‌ఎల్ వంటి సంస్థలు ఐదారు నెలలుగా వేతనాలివ్వకుండా కార్మికులు ఆకలితో అలమటించేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పథకం సక్సెస్ అవ్వడంలో కార్మికుల పాత్రే కీలకంగా ఉందన్నారు. రాత్రింబవళ్లూ పనిచేస్తున్న కార్మికులకు కనీసం పీఎఫ్, ఈఎస్‌ఐ వంటి సదుపాయాలూ లేవని తెలిపారు. కార్మికులకు గుర్తింపు కోసం ఐడీ కార్డులూ ఇవ్వట్లేదన్నారు. రాత్రి వేళల్లో పంపుల వద్ద పనిచేస్తున్న కార్మికులు పాము కాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో నీటి సరఫరా పనులు చేసే సమయంలో రక్షణ నిమిత్తం టార్చ్‌లైట్, వర్షాల్లో పనిచేసే వేళ జర్కిన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం గురించి గొప్పలు చెప్పుకోవడమే కాకుండా ఆ పథకం బాగా నడవడానికి కష్టపడుతున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ అధికారులు.. కాంట్రాక్టర్లు, యూనియన్లతో జాయింట్ మీటింగ్ జరిపి పెండింగ్ వేతనాలు, పీఎఫ్, ఈఎస్‌ఐ, ఐడీ కార్డుల్ని ఇప్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15 వేల మంది మిషన్ భగీరథ కార్మికులు నీటి సరఫరా పనుల్ని ఆపేసి సమరశీల ఉద్యమాలకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు యాదగిరి, మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాములు, కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు రాములు, వెంకటేశం, ప్రభాకర్, నాయకులు అనిల్, రవి పాల్గొన్నారు.

ఐడిసి చైర్మెన్‌గా వేణుగోపాలచారి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడిసి) చైర్మెన్‌గా సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ఉదయం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. దీనికి మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఆర్‌టిసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇఎన్‌సి సి మురళీధర్, సిఎం ఒఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండేతో పాటు పలువురు సీనియర్ నాయకులు, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు ప్రముఖులు తరలివచ్చారు. వేణుగోపాలచారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వేణుగోపాలచారి సొంత జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి అనేక మంది నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేణుగోపాలచారిని శాలువాలతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు కార్పొరేషన్ ఎండి విద్యాసాగర్, ఇరిగేషన్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలో దోపిడీ దొంగల బీభత్సం

- దాడిలో వ్యక్తి మృతి, మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. బైక్‌పై వెళ్తున్న వారిని అడ్డుకుని, వారిపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతిచెందారు. మరొకరు గాయపడ్డారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషోర్‌కుమార్(44), తన స్నేహితుడు తులసితో కలిసి బైక్‌పై నార్సింగికి వెళ్తున్నాడు. నార్సింగి పోలీస్‌స్టేషన్ సమీపంలోని రక్త మైసమ్మ టెంపుల్ వద్ద ఔటర్ రోడ్డు పక్కన వీరిని దోపిడీ ముఠా అడ్డుకుంది. వీరిపై దొంగలు తల్వార్‌తో విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్ర కత్తిపోట్లకు గురైన కిషోర్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. తులసి వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఆయన వెంట పడి మరీ అతనిపై తల్వార్‌తో దాడి చేశారు. ఆ దాడిలో అతని నాలుగు చేతివేళ్లు తెగిపోయాయి. గాయాలతో తల్లడిల్లుతుంటే తన వద్ద ఉన్న రూ.15వేలు దొంగలు లాక్కున్నారు. ఈ క్రమంలోనే అతను వారి నుంచి తప్పించుకుని నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. వెంటనే పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

హైబిజ్ టివి అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - హైదరాబాద్

హైబిజ్ టివి మీడియా అవార్డ్స్-2023కి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైబిజ్ టివి యాజమాన్యం, జ్యూరీ సభ్యులు మాట్లాడుతూ.. 2021, 22లో రెండు సార్లు విజయవంతంగా పురస్కారాలు అందజేశామని తెలిపారు. 3వ ఎడిషన్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలో పని చేస్తున్న జర్నలిజం, అడ్వర్టైజ్‌మెంట్, సర్క్యులేషన్ తదితర కేటగిరీల్లో విశేష సేవలను అందిస్తున్న వారికి సముచిత గౌరవం కల్పించాలని భావించామన్నారు.

గతసారి నిర్వహించిన అవార్డుల ప్రధానానికి దాదాపుగా 500పైగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కొత్తగా డిజిటల్ రంగంలోని వారికి అవార్డులు ఇవ్వడం ద్వారా ఈసారి దరఖాస్తులు మరింత పెరుగొచ్చని అంచనా వేశారు. అర్హులైన జర్నలిస్టులు దరఖాస్తులను పంపవచ్చున్నారు. దరఖాస్తుల స్వీకరణకు జనవరి 25 చివరి తేదిగా నిర్ణయించామని తెలిపారు. ఫిబ్రవరి 4న అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హైబిజ్ టివి వ్యవస్థాపకులు, ఎండి ఎం రాజగోపాల్, క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, భారతీ సిమెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ ఎం.రవీందర్ రెడ్డి, లైఫ్ స్పాన్ సిఎండి నరేంద్ర రామ్ నంబుల, హిందూ బిజినెస్ లైన్ మాజీ అసోసియేట్ ఎడిటర్ సోమశేఖర్, సాక్షి మాజీ జిఎం వినోద్ తదిరులు పాల్గొన్నారు.

మోటార్ వాహన చట్టంతో ప్రయివేటుకే లాభాలు

- ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయడం దుర్మార్గం
- ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సంఘర్ష యాత్ర
- పలుచోట్ల ర్యాలీలు, సభలు

సంఘర్ష యాత్రలో మాట్లాడుతున్న ఎస్ వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహన చట్టం వల్ల ప్రయివేటు పాఠశాలలకు లాభాలు, ఆర్‌టిసికి నష్టాలు వస్తున్నాయని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య అన్నారు. రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర గురువారం నల్లగొండ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో సాగింది. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ పట్టణంలో ర్యాలీ తీశారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో డిపో కార్యాలయం ఎదుట సభ జరిగింది. ఆర్‌టిసి కార్మికులు పాల్గొన్నారు. పెబ్బేరు మండలంలో ర్యాలీ సాగింది. హమాలీ కార్మికులు హాజరయ్యారు. కొత్తకోటలో జరిగిన బహిరంగ సభకు వివిధ రంగాల కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. విధ్వంసమైన రహదారి వ్యవస్థ వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలకు అకారణంగా డ్రైవర్లను బాధ్యులను చేస్తూ జైలుకు పంపాలన్న నిబంధనకు వ్యతిరేకంగా జాతీయ ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరముందన్నారు. దేశవ్యాప్తంగా రవాణా కార్మికుల సమస్యలు మోడీ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. అందుకే పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా సంఘటితంగా కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నూతన మోటార్ వాహన చట్టం వల్ల ఆర్‌టిసి సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. సంక్షేమ రంగం నుంచి రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలిన నూతన మోటార్ వాహన చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2006లో అప్పటి ప్రధానికి ఇచ్చిన వినతిపత్రం మేరకు.. వివి గిరి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ రవాణా రంగ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి 1200 పేజీల నివేదికను 2007లోనే ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఈ నివేదిక ద్వారా కార్మిక రంగ సంక్షేమ కోసం బోర్డును ఏర్పాటు చేయాలని చెప్పినా బుట్ట దాఖలు చేయడం దుర్మార్గమన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ.. చిన్నచిన్న పొరపాట్లకు వేల రూపాయల చలాన్లు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. కార్మికులకు సంక్షేమ బోర్డుతోపాటు ప్రజా ప్రయోజనాల కోసం ఆర్‌టిసి రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

నల్లగొండలో..

నల్లగొండ జిల్లా కేంద్రంలో యాత్ర బృందానికి ఆటో, ట్రాలీ, కారు, జీపు డ్రైవర్స్, లారీ ఓనర్స్, ఆర్‌టిసి, ఎలక్ట్రిసిటీ కార్మికులు తదితర అసోసియేషన్లు, స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నుంచి బిటిఎస్, భాస్కర్ టాకీస్, గడియారం సెంటర్ మీదుగా ఎస్‌పీటీ మార్కెట్ కార్ల అడ్డా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో ముందుకు సాగింది.

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT : L.B.NAGAR
I.A. No. 228 OF 2022, I.A. No. 229 OF 2022 & I.A. No. 610 OF 2022
IN
O.S. No. 1638 OF 2016

Between:
Smt. Enugula Prameela & another ...Petitioners / Plaintiffs
A N D
Vinay Sagar, & others ...Respondents / Defendants

To,
Vinay Sagar, S/o.Not, Known to the Plaintiff aged major, R/o. Plot No. 101, Panchavati colony, Near Mana Studio, Opp; Hari Villu, Manikonda, Shaikpet, Hyderabad.

Please hereby take notice that our clients Enugula Prameela & others have filed the above suit vide **O.S.No.1638 of 2016** aginst the you and others. wherein you have filed your written statement. Our clients filed the above petitions for restoration of the suit aginst the defendant **No.3** and for giving notice in the said petitiones, the Hon'ble Court had orderd notice through publication. The said petitioner are posted to **18-01-2023** for your appearance. So, please make it convenient to appear before tha said Hon'ble Court **on 18-01-2023** at **10:30 AM** failing which the petition will be heard in your absence.

Hence this notice as per the oreders of the Hon'ble Court.

G. SATHYAVEER REDDY
G. PRABHAKAR REDDY
Advocates
H.No. 16-1-30/A/29, Saidabad colony, Hyderabad
Cell: 9652431102, 9391034146

IN TEH COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR.
O.S.No. 1443 OF 2022

Between:
Kontham Krishna Reddy. S/o. Late Kontham Yadi Reddy, Aged about : 57 Years, Occ: Business, R/o.9-6-352, Maruthi nagar, Champapet, Sarrornagar Mandal, Ranga Reddy District -500 079 ...Plantiff
A N D
1. The Tahasildar, Sarrornagr Mandal, Ranga Reddy District, At: Sarrornagar.
2. All Concerned ....Defendants

To,
All Converned

That the general public are herby informed that the plaintiff herein filed the above suit for declaration to declare the plaintiff is the legal heir of deceased Late. Kontham Yadi Reddy, who died on 1**2-09-2015** in repect of the suit schedule property therein which is clearly shown hereunder.

That the above suit posted on **30-01-2023** for appearance. Hence, in this gegard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court on **30-01-2023** at **10:30 A.M** either perosonally or through an Advocate and submit their claims , otherwise, the matter will be decided exparte.

SUIT SCHEDULE PROPERTY

All that H.No. **9-6-352** on plot **No.77,** adm.**300** Square Yards, in survey **No.3,** Situated at Sulthanvalva Village, Sarronagar Mandal, Ranga Reddy District bounded by:

NORTH : 20' Wide Road,
SOUTH : Plot No. 68.
EAST : Plot No. 76.
WEST : Plot.No. 78.

(By order of the court)
M/S. V. NISHANTH REDDY
V. NISHANTH REDY
Advocate
H.NO. 6-2-8/1, Shivarampally(v)
Rajendranagar Mandal,
Ranga Reddy District.
Phone No. 9700263873(M)

IN THE COURT OF THE HON'BLE XVII ADDITIONAL SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.
I.A.No.384 of 2022
IN
O.S.No.1034 of 2014

Between:
V.S.Prasada Rao, S/o. V. Satyanarayana .... **Petitioner/ Plaintiff**
And
1. P. Naresh Singh, S/o.Nandram Singh
2. Heeralal Singh, S/o.Late Dhanraj Singh
...... **Respondents/ Defendants**

NOTICE

To,
1. P.Naresh Singh, S/o.Nandram Singh, R/o.H.No.12-2-417/B/34, Fast Food Centre, Ground Floor, SBI Colony, Gudimalkapur, Hyderabad, also at: R/o.H.No.12-2-407, Sitaram Bagh, Dattatreya Pahad, Hyderabad.
2. Heeralal Singh, S/o.Late Dhanraj Singh, Shop bearing M.No.12-2-417/B/34, Fast Food Centre, Ground Floor, SBI Colony, Gudimalkapur, Hyderabad, also at R/o.H.No.14-10-609, Lalki Talim, Dhoolpet, Hyderabad.

Please take notice that the Petitioner has filed petition vide I.A.No.384/2022 in O.S.No.1034/2014 on the file of Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Court, Hyderabad against you to call for the fixed deposit amount of Rs.2,34,000/- (Rupees Two Lakhs Thirty Four Thousand Only) which was laying in the Punjab National Bank, L.B.Nagar Branch, Hyderabad and said petition is posted on 25/01/2023 at 10:30 am for your appearance either in person or through Advocate. If you fail to appear before the Hon'ble Court on the said date and time, the matter will be decided as per law in your absence.

(By order of the Court).
M.Mahalingappa
Advocate
Counsel for Petitioner
H.No.5-9-919,
Gunfoundry, Hyderabad,
Telangana State - 500 001.
(M) 99850 33603.

IN THE COURT OF THE HON'BLE XVII ADDL.JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT:MAHESHWARAM
O.S No. 207 OF 2022

Between:
1. M. V. Poornachandra Rao.
2. Mohd. Yousuf.
3. Syed Basheeruddin. ...Plaintiffs
A N D
Smt. Adama Chandrakala. ...Defendant

NOTICE

To,
Smt. Adama chandrakala W/o Mohan Reddy, Aged about 50 years, Occupation: House Wife, R/o Sirigiripuram village, Maheshwaram Mandal, Ranga Reddy District, T.S. ....Defendant

Madam,

Please take notice that the above named Plantiffs have filed the above suit for Cancellation of Registered Sale Deed and Perpetual Injunction against the Defendant and the said suit is stands posted to **25-01-2023 10:30 AM** for your appearance. Yor are hereby directed to appear before the said Hon'ble Court on the above said date and time either in person or through an Advocate, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
J.GOPALA KRISHNA,
G. Ramudu,
Advocates
#19, VLR Complex,Opp:Tourist Plaza, kachiguda,Hyderabad, T.S. -27
cell :9393014890, 9392403907

IN THE COURT OF THE HON'BLE XVII ADDL.JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT:MAHESHWARAM
I.A. No. 867 OF 2022
IN
O.S. No. 207 OF 2022

Between:
1. M. V. Poornachandra Rao.
2. Mohd. Yousuf.
3. Syed Basheeruddin ....Petitioners/ Plaintiffs
A N D
Smt. Adama Chandrakala. ...Respondent / Defendant

NOTICE

To,
Smt. Adama chandrakala W/o Mohan Reddy, Aged about 50 years, Occupation: House Wife, R/o Sirigiripuram village, Maheshwaram Mandal, Ranga Reddy District, T.S. ....Respondent / Defendant

Madam,

Please take notice that the above named Plantiffs have filed the above I.A.No. 867/2022 in O.S.No.207/2022 for Interim Injuction against the Respondent/Defendant and the said Petition is stands posted to **25-01-2023 10:30 AM** for your appearance. Your are hereby directed to appear before the said Hon'ble Court on the above said date and time either in person or through an Advocate, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
J.GOPALA KRISHNA,
G. Ramudu,
Advocates
#19, VLR Complex,
Opp:Tourist Plazam kachiguda,
Hyderabad, T.S. -27
cell :9393014890, 9392403907

IN THE COURT OF THE IV SENIOR CIVIL JUDGE, R.R.DIST, AT: L.B.NAGAR
I.A. No. 245 OF 2022
IN
O.S. No. 906 OF 2015

Between:
P. Sugunamma & others ...Petitioners / Plaintiffs
A N D
P. Balraj and another ... Respondents / Defendants.

To,
M/s. Madhupala Estates Pvt. Ltd. rep. by its Managing Director : Sri sunkoju Suresh, S/o. S. Achary, Aged 54 Years,Occ : Business, R/o. H.No. 16-11-741/10/A/A, Dilsukhnagar, Hyderabad.

Please hereby take notice that our clients p. Sugunamma & others had filed the above suit agianst the P. Balraj & others, vide **O.S. No.906 of 2015** on the file of the **Hon'ble IV Senior Civil Judge, R.R. Disrict at L.B. Nagar** and wherein filed a petition for impleading you as party defendant **No.3** in the said suit vide **I.A No. 245 of 2022.** The said case is posted to **18-1-2023** for your appearance. so, please make it convenient to appear before the said Hon'ble Court on **18-1-2023** at **10:30 am,** failing which you will be set exparte.

Hence this notice as per the orders of the Hon'ble Court.

G.SATHYAVEER REDDY
G.PRABHAKAR REDDY,
Advocates

IN THE COURT OF THE HON'BLE XVII ADDITIONAL SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.
I.A.No.286 of 2022
IN
O.S.No.1034 of 2014

Between:
V.S.Prasada Rao, S/o. V. Satyanarayana .... **Petitioner/ Plaintiff**
And
1. P. Naresh Singh, S/o.Nandram Singh
2. Heeralal Singh, S/o.Late Dhanraj Singh
......**Respondents/ Defendants**

NOTICE

To,
1. P.Naresh Singh, S/o.Nandram Singh, R/o.H.No.12-2-417/B/34, Fast Food Centre, Ground Floor, SBI Colony, Gudimalkapur, Hyderabad, also at: R/o.H.No.12-2-407, Sitaram Bagh, Dattatreya Pahad, Hyderabad.
2. Heeralal Singh, S/o.Late Dhanraj Singh, Shop bearing M.No.12-2-417/B/34, Fast Food Centre, Ground Floor, SBI Colony, Gudimalkapur, Hyderabad, also at R/o.H.No.14-10-609, Lalki Talim, Dhoolpet, Hyderabad.

Please take notice that the Petitioner has filed petition vide I.A.No.286/2022 in O.S.No.1034/2014 on the file of Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Court, Hyderabad against you to determine the mesne profits in respect of the suit schedule property i.e. two shops in Ground Floor, house bearing Municipal No.12-2-417/B/34, situated at S.B.I.Colony, Gudimalkapur, Hyderabad and said petition is posted on 25/01/2023 at 10:30 am for your appearance either in person or through Advocate. If you fail to appear before the Hon'ble Court on the said date and time, the matter will be decided as per law in your absence.

(By order of the Court).
M.Mahalingappa
Advocate
Counsel for Petitioner
H.No.5-9-919,
Gunfoundry, Hyderabad,
Telangana State - 500 001.
(M) 99850 33603.

అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌పై కొందరు బిజెపి, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని, అరచకాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌ఎల్ మూర్తి, టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. వారు పాఠశాలల్లోకి చొరబడి ఉపాధ్యాయులపైనా దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. గణేష్ చందా ఇవ్వలేదనే కోపంతో ఆ ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పిల్లలకు దేవుడు లేడంటూ పాఠం చెబుతున్నారని, సరస్వతీదేవిని నిందించారని, అభూత కల్పనలు సృష్టించి బడిలో ఆందోళన చేపట్టారని వివరించారు. ఆ ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా గుడికి తీసుకెళ్లి అతని అభీష్టానికి వ్యతిరేకంగా బొట్టుపెట్టి క్షమాపణ చెప్పించి అవమానించారని పేర్కొన్నారు. ఇటువంటి అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు కొమ్ముకాశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను అణచివేయాలని డిమాండ్ చేశారు.

గుగులోత్ సూర్యపై మతోన్మాదుల దాడికి ఖండన

ఎస్‌ఎఫ్‌ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ సూర్యపై మతోన్మాదులు దాడి చేయడాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌ఎల్ మూర్తి, టి నాగరాజు తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో పోస్టు ఆధారంగా తీవ్ర పదజాలం వాడుతూ సూర్యపై మతోన్మాద గూండాలు దాడి చేశారని తెలిపారు. దాడి జరిగిందంటూ కేసు పెడితే సూర్యపైనే పోలీసులు దాడి చేశారని పేర్కొన్నారు. హక్కులను కాపాడాల్సిన పోలీసులు న్యాయం కోసం వచ్చిన వారిపై నిర్బంధం ప్రయోగించడం సరైంది కాదని తెలిపారు. ఆ పోలీసులపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

వారంలో గ్రూప్-1 ఫలితాలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర తొలి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాల వెల్లడికి టిఎస్‌పిఎస్‌సి కసరత్తు పూర్తిచేసింది. నాలుగైదు రోజుల్లో పరీక్ష ఫలితాలు వెల్లడించాలని భావిస్తోంది. ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలతో పాటు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల షెడ్యూలు ప్రకటించేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష తేదీని దష్టిలో పెట్టుకుని ఏప్రిల్ చివరి వారంలో ఈ పరీక్షలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిపింది. రాష్ట్రంలో 503 గ్రూప్-1 సర్వీసుల పోస్టులను భర్తీ చేసేందుకు టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ ప్రకటన వెలువరించింది.

తాత్కాలిక ప్రయోజనం కాదు..
ప్రజల భవిష్యత్తు చూడండి

- రాజకీయ నాయకులకు తమ్మినేని హితవు
- తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో బిజెపి
- హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి

సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తాత్కాలిక ప్రయోజనాలు చూసి నాయకులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని.. వారి ప్రయోజనాలు కాకుండా ప్రజల భవిష్యత్తును చూసి అడుగులు వేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని సిపిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో తమ్మినేని పాల్గొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో కొందరు పార్టీలు మారుతున్నట్టు వార్తలు వస్తున్నాయన్నారు. నాయకులు తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. బిజెపి ధన, జన బలమున్న నాయకులను ఆకర్షించి తమ పార్టీని బలోపేతం చేసుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకొని రాష్ట్రంలో మత విద్వేషాలు రగిల్చి బలపడాలని బిజెపి చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ఎర కేసులో తనకు సంబంధం లేదని చెప్పుకున్న బిజెపి.. ఆ కేసును సిబిఐకు అప్పగించాలని ప్రయత్నం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు ఎన్నిక తర్వాత బిజెపి కొంత స్పీడు తగ్గిందన్నారు. తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. అందులో భాగంగానే ఈ నెల ఏడున రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేస్తోందని గుర్తు చేశారు. మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా టిఆర్‌ఎస్ పోరాడిందన్నారు. ఆ పార్టీని ఓడించేందుకే కెసిఆర్ టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చారని చెప్పారు. బిజెపి ఆగడాలను అడ్డుకునే వారికి తమ పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతనం రాష్ట్రానికి రావలసిన నదీ జలాల విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తేల్చక నాన్చుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల బతుకు భారంగా మార్చిందని, వాటిని మరిపించేలా అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి వల్ల రాష్ట్రం వినాశం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం జనాభా గణనీయంగా ఉన్న ఈ రాష్ట్రంలో ద్వేష భావం పెంపొందించేందుకు కుట్రలు చేస్తోందన్నారు. చివరకు చిన్న పిల్లల్లోనూ విద్వేశాన్ని పెంచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి ప్రమాదకరమైన రాజకీయం రావడం మంచిది కాదన్నారు.

తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. పోడు భూముల రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎస్‌ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ నిబంధనలు ఉన్నాయని, పాత పద్ధతి ద్వారానే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు అందేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి గురించి తాము ఏ పార్టీతోనూ చర్చలు జరపలేదని, ఎన్నికలప్పుడే ఆ విషయం మాట్లాడుతామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్ తదితరులు ఉన్నారు.

వైవిధ్య ప్రపంచానికి లౌకికవాదం తప్పనిసరి

'రాజ్యం...మతం...కోర్టులు...హక్కులు' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైవిధ్యమైన ప్రపంచ మనుగడకు లౌకికవాదం తప్పనిసరి అని పలువురు వక్తలు హితవుపలికారు. సీనియర్ పాత్రికేయులు ఆలపాటి సురేశ్ వ్యాసాల సంకలనం - 'రాజ్యం...మతం...కోర్టులు...హక్కులు' వీటిపై ఓ జర్నలిస్టు దృక్కోణం అనే పుస్తకాన్ని గురువారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాపక్షం సంపాదకులు కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పుస్తకాన్ని ఆవిష్కరించిన ఐపిఎస్ అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. యూరోపియన్, పశ్చిమ దేశాల్లో క్యాథలిక్కులు, ప్రొటెస్టంట్ల ఘర్షణల నేపథ్యంలో లౌకికవాద భావన ఆవశ్యకతను ఆయా దేశాలు గుర్తించాయని తెలిపారు. భారతదేశానికి బ్రిటీషర్ల రాకతోపాటు ఆ భావన కూడా వచ్చిందని చెప్పారు. అంతకుముందు దేశంలో రాజ్యం-మతం పెనవేసుకునే ఉన్నాయనీ, మతమెప్పుడు సమాజానికి చిక్కులు తేలేదని గుర్తు చేశారు. హిందూ-ముస్లిం రాజుల మధ్య అధికార మార్పిడి కోసం జరిగిన యుద్ధాలే తప్ప, మతాల వారీగా యుద్ధాలు జరిగిన చరిత్ర లేదని స్పష్టం చేశారు. భారత సమాజంలో మొదటి నుంచి పరమతసహనం ఉందని తెలిపారు. మత సామరస్యాన్ని, మత ఉద్రిక్తతలను తగ్గించడానికి జాతీయ నాయకత్వం సంతృప్తికరంగా పని చేయలేదన్నారు. లౌకికవాదం లేకుంటే పలు భాషలు, కులాలు, మతాలు కలిగిన భారత్ ఒక దేశంగా మనగలిగేదే కాదని అభిప్రాయపడ్డారు. తెలుగు వారు రెండు రాష్ట్రాలుగా ఉంటే తప్పని చెప్పిన వారు, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాలైతే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో భారతదేశం రెండు దేశాలైతే తప్పేంటని ప్రశ్నించేందుకు ఎంతో కాలం పట్టదని హెచ్చరించారు.. విశాలాంధ్ర దినపత్రిక సంపాదకులు ఆర్‌వి రామారావు పుస్తకాన్ని సమీక్షిస్తూ.. సురేశ్ మరకలేని అద్దంలో సమాజాన్ని ఆవిష్కరించారని కొనియాడారు. ఎపి హైకోర్టు సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాజ్యాంగానికి మౌలిక నిర్మాణం ఉన్నట్టే సమాజానికి ఉంటుందనీ, ఆ నిర్మాణాన్ని నిలుపుతున్న తాడును తెంపే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే సమాజం ఎంతటి ప్రమాదంలో పడుతుందని సురేశ్ హెచ్చరించారని తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజ ప్రయోజనం కోరుకునే వారందరూ ఆహ్వానించి, ఆస్వాదిస్తూ, ఆనందించే పుస్తకం ఇదని తెలిపారు. ఆలపాటి సురేశ్ మాట్లాడుతూ తెలియని మనిషిని ద్వేషించడం, ఆ ద్వేష భావన పెరుగుతున్నా మౌనం ఉండేలా సమాజాన్ని మానసిక వైకల్యం వైపు నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ధర్నా చేస్తున్న ప్రయివేటు విద్యుత్ బిల్ కలెక్టర్లు

సమస్యలు పరిష్కరించాలి

- ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ప్రయివేటు విద్యుత్ బిల్ కలెక్టర్ల ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్‌లో ప్రయివేట్ విద్యుత్ బిల్ కలెక్టర్లు గురువారం ధర్నా నిర్వహించారు. ఎంపిడిసిఎల్ ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ ధర్నాను ప్రారంభించారు. ఈ ధర్నానుద్దేశించి జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు వై విక్రమ్, రమ్య, వెంకన్న మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి ఇవ్వాలని, బిల్ కలెక్టర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలని, ఇపిఎఫ్, ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్లకు ఇస్తున్న అన్ని సౌకర్యాలూ బిల్ కలెక్టర్లకు ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ వసూళ్ల ద్వారా తగ్గిపోయిన ఉపాధిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు రూరల్ డివిజన్ కార్యదర్శి ఎన్ సీతయ్య మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో బిల్ కలెక్టర్ల జిల్లా అధ్యక్షులు బి ప్రభాకర్, జి గురునాథం, సిహెచ్ శ్రీనివాసరావు, పాశం నాగేశ్వరరావు, హరి, కోటేశ్వరరావు, పి సత్యనారాయణ, దినేష్, భరత్, నరేష్, రహీం, వినోద్ కుమార్, జానీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న రఘుపాల్

సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను నిర్మించాలి

- యుద్ధం, హింసలేని సమాజం ఏర్పడాలి
- ఎఐపిఎస్‌ఒ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రపంచవ్యాప్తంగా పేట్రేగిపోతున్న సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని, యుద్ధం.. హింస లేని సమాజం ద్వారానే మానవాళి మనుగడ ప్రశాంతంగా కొనసాగుతుందని ఎఐపిఎస్‌ఒ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఎఐపిఎస్‌వొ రెండో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచశాంతి వర్ధిల్లాలి అంటే విద్యార్థులు కీలకమైన భూమిక పోషించాలన్నారు. శాంతి అనేది ప్రపంచ సమస్య.. శాంతి సమాజం ఏర్పడితేనే మానవాళి మనుగడ కొనసాగుతోందన్నారు. సామ్రాజ్యవాద, పెత్తందారితనానికి వ్యతిరేకంగా విప్లవాత్మక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. మనదేశంలో గాంధీ, నెహ్రూ, వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు పనిచేశారని గుర్తుచేశారు. ఇప్పుడు మత ఛాందస వాద ప్రమాదగంటికలు మోగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి నిరోధకులు చతుర్వర్ణ వ్యవస్థకు బీజాలు వేస్తున్నారని చెప్పారు. మత రాజ్యం కోసం తపన పడుతున్నారని, దీనిని కట్టడి చేయకపోతే శాంతి నశించి హింస ఉన్మాదం చెలరేగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన విద్యా విధానంతో మతాన్ని బలవంతంగా మనపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచవ్యాప్తంగా చీకటి ఏర్పడిందని, దశాబ్దాలు గడిచినా వాటి ఆనవాళ్లు పోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, పౌరసత్వ బిల్లు, కార్మిక కోడ్‌లు అప్రజాస్వామికమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పక్షులను లెక్కిస్తున్న అటవీ శాఖ సిబ్బంది

కవ్వాల్ టైగర్ జోన్లో జాతీయ పక్షుల దినోత్సవం

పక్షుల గుర్తింపు, గణన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జాతీయ పక్షుల దినోత్సవం సందర్భంగా గురువారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో బర్డ్‌వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందనపల్లి రేంజ్‌లోని మైసమ్మకుంట వద్ద పక్షుల లెక్కింపు చేపట్టారు. అటవీ శాఖ సిబ్బందికి పక్షుల గుర్తింపు, వాటి ప్రవర్తన, ఆవాసం ఉండే పరిస్థితులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బైనాక్యులర్ ద్వారా పకులను వీక్షిస్తూ వాటి పేర్లను గుర్తించారు.

దాదాపు 40కి పైగా పక్షి జాతులను గుర్తించారు. నమోదు చేయబడిన కొన్ని పక్షి జాతులు, గ్రే హేడేడ్ ఫిప్ ఈగల్, కింగ్ ఫిషర్, రామచిలుకలు, దార్తర్, కామన్ మైనా, ఫైడ్ మైనా, బార్న్ స్వాల్, పౌండ్ హెరాన్, ఓపెన్ బిల్ నమోదు చేసినట్టు జన్నారం ఎఫ్‌డిఒ మాధవరావు, ఎఫ్‌ఆర్‌ఒ ఆఫీస్ ఉద్దీన్, రత్నాకర్ రావు పాల్గొన్నారు.

విదేశాల్లో నర్సింగ్ ఉద్యోగావకాశాలు

11న గాంధీ మెడికల్ కాలేజీలో వర్క్ షాప్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విదేశాల్లో నర్సింగ్ ఉద్యోగావకాశాలపై ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరు కానున్నారు. వర్క్‌షాప్‌లో విదేశాల్లో ఆరోగ్య రంగంలో ఉత్తీర్ణులైన నర్సులకు ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యుకె, జర్మనీ, ఇతర యూరోపియన్ దేశాల్లో నర్సులకు పెద్ద ఎత్తున ఉన్న డిమాండ్ నేపథ్యంలో నిరుద్యోగులైన నర్సులకు ఆ సమాచారాన్ని కచ్చితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆయా దేశాల వారీగా ఉన్న అవకాశాలు, భారీగా జీతాలు, నైపుణ్యం కలిగిన వారికి ఉండే అవకాశాలు, అర్హతలు, అర్హతల పరీక్షలు, నియామక ప్రక్రియలు తదితర విషయాలపై నర్సులకు ఉండే సందేహాలను తీర్చనున్నారు. విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి కలిగిన నర్సులకు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశాన్ని వర్క్ షాప్‌లో కల్పించనున్నారు. వర్క్‌షాప్‌లో ప్రభుత్వ, ప్రయివేటు నర్సింగ్, పారామెడికల్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, నర్సింగ్ అసోసియేషన్‌ల నాయకులు, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ , ఐఎల్‌ఓ, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ (ఎన్‌ఎస్ డిసిఐ), సిఐఐ స్కిల్లింగ్ డివిజన్ ప్రతినిధులు, ఎన్‌సిఎల్‌ఇఎక్స్-ఆర్‌ఎన్, ఐఎల్ టిఎస్, ఒఇటి, ఇతర అర్హత పరీక్షలకు శిక్షణ పొందిన నర్సులు పాల్గొంటారు.

టీచర్‌పై దాడిచేసిన అరాచక శక్తులను శిక్షించాలి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరు బిజెపి, విహెచ్‌పి, , భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ తీవ్రంగా ఖండించింది. మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలనీ, ఆ ఉపాధ్యాయునికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, ఎం రవీందర్, ఎం సోమయ్య, టి లింగారెడ్డి, యూ పోచయ్య, డి సైదులు, సయ్యద్ షౌకత్ అలీ, పి రాజయ్య, కొమ్ము రమేష్ తదితరులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

డెయిరీ లో'పాలు'

- సకాలంలో అందని పాలబిల్లులు
- రాష్ట్రం మొత్తం వచ్చినా ఖమ్మంలో ఆలస్యం
- పక్షానికోసారి ఐదారు రోజులు లేటు
- డిడిని అడిగితే మేనేజర్లపై నెపం
- రైతుల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం విజయ డెయిరీ లోపాల పుట్టగా తయారైంది. అస్తవ్యస్త విధానాలతో సకాలంలో బిల్లులు అందక రైతులు అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పక్షం రోజులకోసారి రావాల్సిన బిల్లులు ఖమ్మం డెయిరీలో మాత్రం ఐదారు రోజులు ఆలస్యమవుతుండటంతో రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. సకాలంలో బిల్లులు ఇవ్వాలని కేంద్రాల నిర్వాహకులు డెయిరీ ఉపసంచాలకులను నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మంలోని విజయ డెయిరీ ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు.

ప్రశ్నిస్తే కేసులు..

డెయిరీ ఉపసంచాలకుల తీరు, ల్యాబ్‌టెక్నీషియన్ వైఖరీ కారణంగానే బిల్లులు ఆలస్యమవుతున్నాయని సొసైటీ నిర్వాహకులు ఆరోపించారు. ఇదే విషయమై పాడిరైతుల పరిరక్షణ రాష్ట్రవ్యాప్త వాట్సాప్ గ్రూప్‌లోనూ కొన్ని పోస్టులు పెట్టారు. ల్యాబ్ టెక్నీషియన్లు బంధువుల పేర్లతో మిల్క్ పార్లర్లు నిర్వహిస్తూ దొడ్డిదారిలో పాలు తరలిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఉపసంచాలకులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని వివిధ పాడి రైతు సొసైటీల అధ్యక్షులు మండిపడ్డారు. వీటిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత సొసైటీల నిర్వాహకులపై ల్యాబ్‌టెక్నీషియన్ ఖమ్మం టూటౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టారని బాధితులు తెలిపారు. వారంరోజుల పాటు స్టేషన్ చుట్టూ తిప్పినట్టు వాపోయారు. తిరిగి రైతులూ డిడి వి సత్యనారాయణ, ల్యాబ్‌టెక్నీషియన్ నాగశ్రీపై కేసు పెట్టడంతో చివరికి ఇరువర్గాలు రాజీకి వచ్చాయి.

నెలరోజులుగా ఆలస్యం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 15 రోజులకోసారి పాడిరైతులకు బిల్లులు చెల్లిస్తుంటారు. తొలి పక్షం రోజులకు సంబంధించి 30, 31 తేదీల్లో బిల్లులు చేసి హైదరాబాద్‌లోని సమాఖ్య కార్యాలయానికి పంపితే 1 లేదా 2 తేదీలోగా అకౌంట్లలో డబ్బులు పడతాయి. రెండో పక్షం రోజులకు చెందిన బిల్లులు 16, 17 తేదీల్లో చెల్లిస్తారు. కానీ డిసెంబర్ నెలకు సంబంధించిన మొదటి పక్షం రోజుల బిల్లులు ఆరు రోజులు ఆలస్యంగా 22వ తేదీన పడ్డాయి. రెండో పక్షం రోజుల బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా రెండవ తేదీనాటికి అకౌంట్లలో జమ అయ్యాయి. కానీ ఖమ్మం జిల్లా పాడి రైతుల బిల్లులు మాత్రం ఐదవ తేదీ సాయంత్రం వరకూ జమ కాలేదు. బిల్లులు ఆలస్యమవ్వడం వల్ల జిల్లా వ్యాప్తంగా 230 సెంటర్లకు చెందిన పదివేల మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోరైతుకు రోజుకు కనిష్టంగా రూ.300 గరిష్టంగా రూ.పది వేల వరకు ఖర్చు వస్తుండటంతో ఆర్థికంగా సతమతమవుతున్నారు. ఫ్యాట్ లెవల్ ఏడు వస్తే రూ.50, 7.2 వస్తే రూ.72 చొప్పున జిల్లా వ్యాప్తంగా రూ.కోటి వరకు పక్షం రోజుల బిల్లులు రైతులకు అందాల్సి ఉంది.

అస్తవ్యస్త విధానాలే కారణం?

డెయిరీ నిర్వహణలో అస్తవ్యస్తత నెలకొనడంతోనే బిల్లులు ఆలస్యమవుతున్నాయని సొసైటీ నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. డెయిరీ లాస్‌లో నడుస్తుందనే నెపంతో బిల్లులు ఆలస్యం చేస్తున్నారని, రైతులు పోసిన పాలకే బిల్లులు ఇస్తున్నప్పుడు ఈ కారణం సహేతుకం కాదని అంటున్నారు. ల్యాబ్ నిర్వహణలోని లోపాలు, టెక్నీషియన్ల ఇష్టారాజ్యం, మేనేజర్లు, డిడి మధ్య సమన్వయలోపం వెరసి పాలన అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపిస్తున్నారు. పాడిలేని చైర్మెన్ వెంకటయ్య కూడా ఇందుకు మరో కారణమని చెబుతున్నారు. గతంలో డిడిగా ఉన్న భరతలక్ష్మిని పక్కకు పెట్టి ఆమె స్థానంలో రవికుమార్‌ను నియమించారు. కొద్దిరోజులకే రవికుమార్‌ను హైదరాబాద్ బదిలీ చేశారు. ఆయన స్థానంలో సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. భరతలక్ష్మిని మేనేజర్‌గా నియమించారు. ఆమె గత నెల సిక్ లీవ్ తీసుకోవడంతో ఇన్‌చార్జి మేనేజర్‌గా రవికుమార్‌ను నియమించారు. తిరిగి ఆమె 4వ తేదీన విధుల్లో చేరారు. రవికుమార్ హైదరాబాద్ వెళ్లారు. బిల్లులు చేయాల్సిన మేనేజర్, డిడిల మధ్య సమన్వయలోపమే బిల్లుల ఆలస్యానికి ప్రధాన కారణంగా సెంటర్ల బాధ్యులు ఆరోపిస్తున్నారు.

బిల్లుల ఆలస్యంపై రైతులు నిలదీస్తున్నారు..

ఇమ్మిడి శ్రీను, లాలాపురం సొసైటీ ప్రెసిడెంట్, డెయిరీ డైరెక్టర్

బిల్లులు ఆలస్యమవుతుండటంతో రైతులు ఇబ్బంది పెడుతున్నారు. ఇదే విషయమై డిడిని ప్రశ్నిస్తే మేనేజర్లపై నెపం వేస్తున్నారు. ల్యాబ్‌టెక్నీషియన్ల వైఫల్యమూ దీనికి తోడైంది. దీనివల్ల బిల్లులు ఆలస్యమవుతున్నాయి. దీనిపై డిడికి తరచూ ఫోన్ చేస్తున్నానని నా నంబర్ బ్లాక్ చేశారు. ఆవేదన చెప్పుకుందామని డెయిరీకి వచ్చాం. మా గోడు వినిపించుకునే పరిస్థితి లేకపోవడంతో ధర్నా నిర్వహించాం. గురువారం రాత్రి కల్లా బిల్లులు పడకపోతే తిరిగి శుక్రవారం ధర్నా నిర్వహిస్తాం.

నెలరోజులుగా కొంత ఆలస్యమవుతోంది..

వి సత్యనారాయణ, ఉపసంచాలకులు, విజయ డెయిరీ, ఖమ్మం

నెలరోజులుగా వివిధ కారణాలతో బిల్లులు ఆలస్యమవుతున్నాయి. బుధవారమే చేసి పంపించాం. గురువారం రాత్రికి బిల్లులు పడతాయి. ఇటువంటి పరిస్థితి మరోమారు పునరావృతం కాకుండా చూస్తాం.

డాక్టర్ బి జయరాములును ఆర్ దమయంతికి ప్రతిభా పురస్కారలతో సత్కారం

సాహితీ వేత్తలను గౌరవించటం ఉత్తమ సంప్రదాయం

ప్రజాశక్తి - కల్చరల్

సాహితీవేత్తలలోని ప్రతిభను గుర్తించి వారిని గౌర వించుకోవటం ఉత్తమ సంప్రదాయమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలెటి పార్వతీశం అన్నారు. శ్రీత్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళావేదిక పై సాహితీ కిరణం మాస పత్రిక నిర్వహణలో సాహితీవేత్త డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి 70 ఏళ్ల అసీతి ఉత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ పార్వతీశం పాల్గొని మాట్లాడుతూ నిరంతర రచనా శీలి విజయలక్ష్మి మహా భారత కథలపై విశేష పరిశోధకులు అని తెలిపారు. ఆమె ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారు జయరాములు, దమయంతిలు సాహిత్యంలో తమకంటూ ప్రత్యేక స్థానం పొందిన వారని కొనియాడారు. అధ్యక్షత వహించిన సాహితీ వేత్త ఎం దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ విజయలక్ష్మి సాహితీ జిగేష సంస్థను స్థాపించి ఎందరో యువ కవులను ప్రోత్సాహిస్తున్నారని వివరించారు. సాహితీ కిరణం పత్రిక సంపాదకులు పొత్తూరి సుబ్బారావు స్వాగతం పలికిన అనంతరం డాక్టర్ బి జయరాములును ఆర్ దమయంతిని ప్రతిభా పురస్కారలతో సత్కారం చేశారు కళా పోషకుడు జి వెంకట రెడ్డి నిర్వహణలో కవి వెంకట దాసు వ్యాఖ్యానం లో విజయలక్ష్మి ఆసీతి జన్మ దిన సత్కారం జరిగింది

ప్రత్యక్ష, పరోక్ష పన్ను చెల్లింపుల స్వీకరణ

సిటీ యూనియన్ బ్యాంక్ వెల్లడి

చెన్నయ్ : తమ శాఖల్లో ప్రత్యక్ష, పరోక్ష పన్నులను స్వీకరిస్తున్నట్లు సిటీ యూనియన్ బ్యాంక్ (సియుబి) వెల్లడించింది. సరికొత్త ఇ- ఫైలింగ్ పోర్టల్ టిన్ 2.0 సాంకేతిక అనుసంధానం ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆ బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం ఆదాయపు పన్ను శాఖ పోర్టల్‌తో అనుసంధానం అయినట్లు పేర్కొంది. దీంతో ఇకపై యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు తమ వ్యక్తిగత, కార్పొరేట్ పన్నులను చెల్లించడానికి వీలుందని వెల్లడించింది. ఈ సేవలు అందించే కొన్ని ప్రయివేటు బ్యాంక్‌ల్లో తమకు ఈ అవకాశం దక్కినట్లు పేర్కొంది. సియుబి శాఖలను సంప్రదించడం ద్వారా గానీ లేదా నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా సరళమైన ప్రక్రియ ద్వారా పన్ను చెల్లింపులు చేయవచ్చని పేర్కొంది.